క్లుప్తంగా

క్రీడా దుస్తుల వితరణ



విద్యార్థులు, ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

తాడిపత్రిటౌన్ (పెద్దవడుగూరు): పెద్దవడుగూరు మండలం వీరన్నపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు రూ.20 వేలు విలువ గల 32 జతల క్రీడా దుస్తులను గురువారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు అమర్, పవన్, రమేష్, బాలక్రిష్ణ, రామాంజినేయులు, నాగరాజు, చెన్నకేశవ, మీనాక్షి, రంగనాయకులు, పుల్లారెడ్డి, పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేయండి

పామిడి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో ప్రబోధ సేవాసమితి– ఇందూ జ్ఞాన వేదిక సంయుక్తంగా శనివారం మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలను జయప్రదం చేయాలని ఆ సమితి సభ్యులు శుక్రవారం కోరారు. ఈ మేరకు వారు కృష్ణాష్టమి వేడుకల ప్రతులను పంపిణీ చేశారు.

ఎమ్మార్సీ సిబ్బందికి సన్మానం


ఎమ్మార్సీ ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంఈఓలు చంద్రశేఖర్, పరమేశ్వర్‌రెడ్డి

యల్లనూరు: మండల విద్యాశాఖాధికార్యాలయంలో పని చేస్తున్న సీఆర్పీ బాలాజీ, బెస్ట్ మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్లు ప్రదీప్, గురు ఉత్తమ సేవలు కనబర్చినందుకు ఉత్తమ సేవా అవార్డులను శుక్రవారం ఎంఈఓలు చంద్రశేఖర్, పరమేశ్వర్‌రెడ్డి సన్మానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారికి అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వెన్నపూసపల్లి క్లస్టర్ సీఆర్పీ రవి, ఎమ్మార్సీ సిబ్బంది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తాడిపత్రిటౌన్: తాడిపత్రి పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇంటిపై నుంచి పడి అనంతపురానికి చెందిన నవీన్(34) చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనంతపురంలోని పిల్లిగుండ్ల కాలనీకి చెందిన మనోహర్, వసంతమ్మ కుమారుడు నవీన్ ఈనెల 13న తాడిపత్రి పట్టణంలో బైపాస్‌రోడ్డు సమీపంలో ఇంటి నిర్మాణపు పనుల కోసం వచ్చి పనులు చేస్తుండగా బిల్డింగ్‌పై నుంచి పట్టుతప్పి కిందపడ్డాడు. తీవ్ర గాయాల పాలైన అతడిని స్థానికులు అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అతడు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పామిడిలో వర్షం

పామిడి: పామిడిలో శుక్రవారం సాయంత్రం బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఈదురుగాలులకు దాబారేకులు ఎగిసిపడ్డాయి. ఈ వర్షాలతో లోతట్టు ప్రాంతాలైన నెహ్రూకాలనీ, సీఎస్ఐ చర్చి కాలనీ, బీసీ కాలనీ, వెంగమనాయుడు కాలనీ, చైతన్యకాలనీ, వీకే ఆదినారాయణరెడ్డి కాలనీ, నాయీ బ్రహ్మణ కాలనీ తదితర వీధులు వర్షపునీటి మయమయ్యాయి. వరుస వర్షాలతో సాగు చేసిన పంటలు కుళ్లి నష్టం వాటిల్లుతోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు

తాడిపత్రి రూరల్: శ్రావణమాసం 4వ శుక్రవారాన్ని పురస్కరించుకుని వేదగాయత్రిమాత గంధపు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని సంజీవనగర్‌లోని వేద గాయత్రి అమరలింగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.
యాడికి: మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం, ఆర్య వైశ్య మహిళాసంఘం ఆధ్వర్యం లో మహిళలు నెమలీకలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కింద పడి మహిళకు గాయాలు


గాయపడిన అంజలి

గుత్తి: పెద్దవడుగూరు మండలం విరుపాపురం గ్రామానికి చెందిన అంజలి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. అంజలి ఇంటి వద్ద ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో అక్కడున్న కట్టె ముఖానికి గుచ్చుకుని తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆమెను గుత్తి ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఏడు కుట్లు వేశారు. అనంతరం అనంతపురం రెఫర్ చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


బుక్కరాయసముద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న మాజీ మంత్రి శైలజానాథ్


గుంతకల్లులోని పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న నైరుతిరెడ్డి, పార్టీ నాయకులు



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తాడిపత్రి కోర్టులో జెండా ఎగురవేసిన మేజిస్ట్రేట్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, కోర్టులు, పోలీసు స్టేషన్లు, రైల్వేస్టేషన్ తదితర వివిధ ప్రాంతాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. అధికారులు జాతీయజెండా ఎగురవేసి జాతీయ దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. దేశ నాయకులు, స్వాతంత్ర సమయర యోధుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు.

తాడిపత్రిటౌన్: తాడిపత్రి పట్టణంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్‌స్టేషన్‌లలో, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పోలీస్‌స్టేషన్‌లలో రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి, పట్టణ ఎస్ఐ గౌస్‌బాషా, ఎక్సైజ్ సీఐ నాయుడు, సబ్ రిజిస్ట్రార్ శివనారాయణ, ఎంపీడీఓ ఫజిల్‌బాషా జెండా వందనం చేశారు.
తాడిపత్రి రూరల్: మునిసిపల్ కార్యాలయం, గాంధీ సర్కిల్‌లో జరిగిన వేడుకల్లో మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కోర్టులో మేజిస్ట్రేట్ అనిల్‌కుమార్ జెండా ఎగురవేశారు.
తాడిపత్రిటౌన్(పెద్దవడుగూరు): పెద్దవడుగూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీటీ వెంకటేశ్వరమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఆంజనేయులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి, ఎంఈఓ కార్యాలయంలో పీఓ రాముడు, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏఓ మునిక్రిష్ణ జెండా వందనం చేశారు.
యాడికి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, రమేష్ నాయుడు దంపతులు, ఎంపీడీఓ వీర్రాజు, తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మహబూబ్‌బాషా, పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఈరన్న, ఎమ్మార్సీలో ఎంఈఓలు కాశెప్ప, ధనలక్ష్మి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం చంద్రశేఖర్ జెండా ఎగుర వేశారు. ఉపసర్పంచు కాసా చంద్ర మోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు పాల్గొన్నారు.
పెద్దపప్పూరు: మండలంలో తహసీల్దార్ బాలాజీరాజు, ఎంపీడీఓ శకుంతల, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, ప్రిన్సిపల్ శంకర్‌ప్రసాద్, గ్రంథాలయ అధికారి శంకర్ తదితరులు జెండా వందనం చేశారు.
శింగనమల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ యోగేశ్వరి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ కౌలుట్లయ్య, మండల విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈఓ నరసింహరాజు జాతీయ పతాకాలను ఎగుర వేశారు.
గార్లదిన్నె: మండలంలోని ట్రాక్టర్ నగర్, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, వెలుగు కార్యాలయం పోలీస్‌స్టేషన్, గ్రంథాలయం,ఎమ్మార్సీ కార్యాలయం, పీహెచ్‌సీ వద్ద అధికారులు జాతీయ జెండా ఎగరవేశారు.
యల్లనూరు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయరెడ్డి, తహసీల్దారు కార్యాలయంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దారు మునేంద్ర, తిరుమలాపురం పంచాయతీ కార్యా లయంలో వైఎస్సార్‌సీపీ సర్పంచు అజ్జుగుట్టు రామాంజులరెడ్డి జెండా ఎగరవేశారు. ఎంఈఓ చంద్రశేఖర్, పరమేశ్వరెడ్డి , ఈఓఆర్డీ మనోహర్‌బాబు, ఏపీఓ ఓబిరెడ్డి , లైబ్రరియన్ ప్రకాష్‌రెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.
బుక్కరాయసముద్రం: స్థానిక హసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీహరిమూర్తి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సాల్మాన్, ఎంపీపీ సునీత, హాస్పిటల్‌లో డాక్టర్ తెహరున్నీసా, అగ్రికల్చర్ కార్యాలయంలో ఏఓ శ్యాం సుందర్‌రెడ్డి, ఎంఈఓ కార్యాయలంలో లింగా నాయక్, నవీద జాతీయ జెండా ఎగుర వేశారు. బీకేఎస్ జెడ్పీ హైస్కూల్‌లో ఎమ్మెల్యే బండారు శ్రావణి జెండా ఎగుర వేశారు. సిద్ధరాంపురం జెడ్పీ హైస్కూల్‌లో మాజీ జెడ్పీటీసీ రామలింగారెడ్డి సీసీ కెమెరాలను అందజేశారు. అలాగే రెడ్డిపల్లి కేవీకే, రేకులకుంట పరిశోధనా స్థానంలో శాస్త్రవేత్తలు జాతీయ జెడాలను ఎగుర వేశారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు..

గుంతకల్లు టౌన్: ఎందరో మహనీయుల స్వాతంత్య్ర పోరాటం, ప్రాణత్యాగాల కారణంగానే మనమంతా స్వేచ్ఛావాయువులను పీలుస్తున్నామని, వారి స్ఫూర్తితో ముందుకు సాగుదామని గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జింకల రామాంజినేయులు, పట్టణ అధ్యక్షు డు ఎండీ.ఖలీల్, కౌన్సిలర్లు నీలావతి, లింగన్న, పార్టీ సీనియర్, అనుబంధ సంఘాల నాయకులు ఫ్లయింగ్ మాబు, పి.వలి, భీమలింగప్ప, ఎల్లప్ప, బావన్న, వీరేష్, ఎంఎం.రెహమాన్, మౌలా, మోతేమస్తాన్, బాబూరావు, ఆరీఫ్, వంశీయాదవ్, రంగనాయకులు, తిమ్మప్ప, కరీమ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే జయరామ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, కమిషనర్ నయిమ్‌అహ్మద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో జరిగిన వేడుకల్లో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌పై సీఐ మనోహర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జేఎఫ్‌సీఎం, రైల్వే కోర్టుల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జయరామ్, న్యాయవాదులు పాల్గొన్నారు.
గుంతకల్లు: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఎంపీఐ కార్యాలయంలో ఎంపీఐ రాజాబాబు, ఎక్సైజ్ పోలీసుస్టేషన్ సీఐ శివసాగర్, రైల్వే మజ్దూర్ యూనియన్, ఎంప్లాయీస్ సంఘ్ కార్యాయాల్లో డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఎస్.వి జయ్‌కుమార్, కే.ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణ అపోపా, ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేశారు.
గుంతకల్లు రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బీవీ మాధవి, ఎంపీడీఓ నాగభూషణం జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈఓ ఎం.విజయరాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
గుత్తి: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జబ్బార్‌మియా, చైర్ పర్సన్ వన్నూర్ బీ, మదరాసాలో మదరసా, సఫా బైతుల్ మాల్ కార్యాలయంలో నిర్వాహకుడు మౌలానా మహమ్మద్ అబ్దుల్ హక్, పోలీసు స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్ఐలు అస్లాం బేగ్, గోపాల్ కోర్టుల ఆవరణలో ఏడీజే బి సాధుబాబు, సీనియర్ సివిల్ జడ్జి కాశీ విశ్వనాథ్ చారి, సబ్ జైల్లో సూపరింటెండెంట్ మహేశ్వరుడు, ఎస్టీఓ కార్యాలయంలో ఎస్టీఓ సురేష్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ మంజునాథ్ ,ఫోర్టు రైల్వే స్టేషన్‌లో గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు చౌదరి విజయ భాస్కర్ జెండా ఎగురువేశారు. రైల్వే డీజిల్‌షెడ్‌లో సీనియర్ డీఎంఈ ప్రమోద్, ఏపీ పెన్షనర్ల భవనంలో అధ్యక్షుడు అబూబకర్, ఆర్ఎస్‌లోని రైల్వే పెన్షనర్స్ భవనంలో సంబంధమూర్తి, లయన్స్ క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ రుఖియా బేగం, బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో టీటీ పద్మావతి, శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద జెండాను బలిజ సంఘం పట్టణ, మండల అధ్యక్షులు శ్రీకరం హరి, బండి సత్య, రమణ ఆవిష్కరించారు.
గుత్తి రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్, తహసీల్దార్ పుణ్యవతి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ రెహన వసీమ్ జెండాలను ఆవిష్కరించారు. డీటీ సూర్యనారాయణ, ఆర్ఐ హనుమప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశ్విని, ఫాతిమా, జేఏఓ మనోహర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.
పామిడి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కే తేజోత్స్న, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఏపీఎస్‌పీడీఎస్ కార్యాలయంలో ఏఈ మధుసూదన్‌రావు, ఎమ్మార్సీలో ఎంఈఓ జయానాయక్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ యుగంధర్, పంచాయతీ కార్యాలయంలో ఈఓఆర్డీ అశ్వర్థ నాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుభద్రమ్మ, మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ అరుణ, టీసీ హైస్కూల్‌లో హెచ్‌ఎం కే రామ్‌కుమార్ , ఏఓ కార్యాలయంలో ఏఓ విజయకుమార్ జాతీయజెండా ఎగురవేశారు.

స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తికి విఘాతం

• మాజీ మంత్రి శైలజానాథ్

బుక్కరాయసముద్రం: స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తి, భారత రాజ్యాంగానికి రాష్ట్రంలో విఘాతం కలుగుతోందని వైఎస్సార్‌సీపీ శింగనమల నియోజక వర్గం సమన్వయ కర్త, మాజీ మంత్రి శైలజానాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన స్వాతంత్య్ర దిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శైలజానాథ్ హాజరయ్యారు. మందుగా జాతీయ జెండా ఎరుగ వేసి నియోజక వర్గ ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ నాడు ఎంతో మంది స్వాతంత్య్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేడు స్వేచ్ఛా వాయువుల మధ్య జీవిస్తున్నామన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా పాలకులు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ప్రజా స్వామ్యంలో ఓటుపై నమ్మకం లేకుండా పోయేలా నేటి పాలకులు చేశారన్నారు. నిన్న జరిగిన పులివెందులలో ఓటరు ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలని పోలీసులు, అధికారుల కాళ్లు పట్టుకున్న సంఘటనలు చూశామన్నారు. చంద్రబాబు వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని అక్రమాలు, దౌర్జన్యాలు, ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు, ప్రశ్నించే వారిని జైల్లో పెట్టించడం వంటి జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఎవరికీ శాశ్వతం కాదని వాటిని గుర్తు పెట్టుకోవాలన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం అందరం నిలబడాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఆరు మండలాల కన్వీనర్లు, అనుబంధ సంఘాల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


గుంతకల్లు: రైల్వే కోర్టు ఆవరణలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న జడ్జి దుర్గాకళ్యాణి


గుత్తిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్ పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ జబ్బార్‌మియా


గుత్తిలోని ఏడీజే కోర్టులో ఏడీజే సాధుబాబు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


పామిడి ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి


శింగనమల పోలీస్‌స్టేషన్‌లో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న సీఐ కౌలుట్లయ్య


యాడికి ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, రమేష్ నాయుడు


పెద్దపప్పూరు: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వెంకటరామిరెడ్డి

గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించండి

శింగనమల: గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నిదనవాడ గ్రామంలో సీపీఎం మండల పార్టీ కమిటి సమావేశం మండల కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వాంతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా నిదనవాడ గ్రామంలో ఎస్సీలు శ్మశాన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. హెచ్చెల్సీ చివరి ఆయకట్టు వరకూ సాగు నీరు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల డబ్బులను బ్యాంక్‌లలో పాత బకాయిలకు జమ చేయకుండా అబ్దిదారులకు అందించాలన్నారు. ఏకులనాగేపల్లికి తారు రోడ్డు వేయాలన్నారు. ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలన్నారు. రాచేపల్లి లీడ్ క్యాప్ ఓపన్ చేసి, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, జయరాముడు, సూర్యప్రకాష్, శ్రీనివాసులు, మేకల పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఓనల్లప్ప

చంద్రబాబు మాయలో పడొద్దు

యల్లనూరు: చంద్రబాబు మాయలో పడొద్దని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు చింతకాయమంద శివశంకర్ సూచించారు. శుక్రవారం మండలంలోని మల్లాగుండ్ల , లింగారెడ్డిపల్లి, గడ్డంవారిపల్లి, దుగ్గపల్లి గ్రామాల్లో చంద్రబాబు మేనిఫెస్టో రీకాలింగ్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విష్ణునారాయణ, రామ్మోహన్, చింతకాయమంద నాగరంగయ్య, మల్లాగుండ్ల రామ్మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, గడ్డంవారిపల్లి రామకృష్ణారెడ్డి, రామాంజులరెడ్డి, లక్ష్మిరెడ్డి, రాజేష్‌రెడ్డి, లింగారెడ్డిపల్లి సుబ్బయ్య, పాతపల్లి తిరుపాల్‌రెడ్డి, తిరుమలాపురం కృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, బుక్కాపురం రామాంజి తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్, నాయకులు

ఎక్సైజ్ సీఐకి ఉత్తమ సేవా పురస్కారం


ఉత్తమ సీఐగా అవార్డు అందుకుంటున్న ఉమాదేవి


పీసీ భాస్కర్ నాయుడు

గుత్తి: గుత్తి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ ఉమాదేవికి ఉత్తమ పురస్కారం దక్కింది. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురంలోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆమెకు ఉత్తమ అవార్డును ప్రదానం చేశారు. అలాగే గుత్తి పోలీసు స్టేషన్‌లోని ఐడీ పార్టీలో పీసీగా పని చేసే భాస్కర్ నాయుడుకు ఉత్తమ అవారు దక్కింది. ఆయన జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదగా అవార్డును అందుకున్నారు అదే విధంగా ఎస్‌బీ కానిస్టేబుల్ మోహన్‌కు కూడా అవార్డు దక్కింది.

రేపు కంటి వైద్య శిబిరం

పామిడి: పట్టణంలోని భావసార క్షత్రియ కల్యాణ మండపంలో పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ సీనియర్ వైద్యాధికారి నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షుడు కే రఘువీర్ రావ్ శుక్రవారం తెలిపారు. శిబిరానికి వచ్చేవారు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో పాటు మూడు పాస్ ఫోటోలు, సెల్‌ఫోన్ నంబర్‌తో హాజరుకావాలన్నారు. అవకాశాన్ని మండల, మండలేతర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదనపు సమాచారం కోసం 9440550000, 9866589899 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల స్కేటింగ్ మారథాన్



స్కేటింగ్ మారథాన్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ నయీమ్ అహ్మద్

గుంతకల్లుటౌన్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన పలువురు చిన్నారులు జాతీయ జెండాలు చేతపట్టుకుని 79 నిమిషాల పాటు నిర్వహించిన స్కేటింగ్ మారథాన్ ఆకట్టుకుంది. శుక్రవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మారథాన్‌ను కమిషనర్ నయీమ్ అహ్మద్ ప్రారంభించారు. రైల్వేగ్రౌండ్ వరకూ స్కేటింగ్ మారథాన్ కొనసాగింది.

'పది' విద్యార్థులకు ప్రోత్సాహకం

పామిడి: పట్టణంలోని టీసీ హెస్కూల్‌లో స్వాత్రంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం 1990–91 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు.. ప్రస్తుత పదో తరగతి ప్రతిభావంత విద్యార్థులను నగదు బహుమతులతో ప్రోత్సహించారు. లింబకర్ దినేష్‌కు రూ.5 వేలు, ప్రణీతబాయికి రూ.3 వేలు, డీ శైలజకు రూ.2 వేలతో పాటు అలాగే గణితశాస్త్రంలో అధిక మార్కులు పొందిన లింబకర్ దినేష్‌కు అదనంగా మరో రూ.2116 నగదు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షఫి, నాగరాజు, అనిల్‌కుమార్ రాజా, బుజ్జిబాబు, కృష్ణారావు, జీవన్. పుల్లయ్య, గాదిలింగప్ప పాల్గొన్నారు. అలాగే స్థానిక పెన్షనర్ల హోమ్‌లో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవించారు. కార్యక్రమంలో ఆసంఘం సభ్యులు ముంటిమడుగు రవీంద్రారెడ్డి, ప్రభాకర్ రావు, షేక్‌హుశేన్, సంజీవరాజు, రామయ్య, బాబా ఫక్రుద్దీన్, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

అధికారులకు 'ఉత్తమ' అవార్డుల అందజేత


మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న గుంతకల్లు డీఎల్‌డీఓ విజయలక్ష్మి

సాక్షి బృందం: విధి నిర్వహణలో అత్యున్నత సేవలను అందజేసిన తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లోని పలువురు అధికారులు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాత్రంత్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.


మల్లికార్జున, ఏఎస్ఐ, జీకేఎస్


పుల్లారెడ్డి, ఏపీడీ, తాడిపత్రి


మంజునాథ్, డీటీ, తాడిపత్రి


శ్రావణి, సర్వేయర్, యల్లనూరు


సాగర్, ఎస్ఐ, నార్పల


వెంకటస్వామి, కసాపురం ఎస్ఐ


వెంకటేష్ హెడ్‌కానిస్టేబుల్


రమేష్, పశు వైద్యాధికారి, గార్లదిన్నె


శివకుమార్, హెడ్ కానిస్టేబుల్, నార్పల


కే.జ్యోత్స్న ఎంపీడీఓ, పామిడి


సుధాకర్‌రావు, డీఆర్‌డీపీ, యాడికి


సత్యమూర్తి, ఈసీ యల్లనూరు


ప్రతాప్ రెడ్డి యాడికి తహసీల్దార్


శ్రీనివాసులు, యాడికి మలేరియా అధికారి


వీరాస్వామి, డీఆర్‌డీపీ, తాడిపత్రి


విజయకుమార్, అసిస్టెంట్ ఇంజినీరు, గార్లదిన్నె


వంశీ, సర్వేయర్, గార్లదిన్నె


గుల్బార్‌రేషా, వీహెచ్‌ఏ, గార్లదిన్నె


బాలాజీరాజ్, తహసీల్దార్, పెద్దపప్పూరు


నిఖిత శివాని, జూనియర్ అసిస్టెంట్, జీకేఎస్